# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 68 | పేజీలు: 4 | వెల: రూ.4/- | గురువారం 30 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లు

హైదరాబాద్, అక్టోబర్ 29 (నమస్తే ఉదయం)

తీరం దాటిన మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. తీర ప్రాంతాల జిల్లాలో విధ్వంసం సృష్టించిన మొంథా.. మిగతా జిల్లాల్లోనూ తీవ్ర పంట నష్టాన్ని మిగిల్చింది.. ఇక, తుఫాన్ ప్రభావంతో.. ఈస్ట్ కోస్ట్, సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో పెద్ద సంఖ్యలో రైళ్లను పూర్తిగా రద్దు చేయాల్సిన పరిస్థితి.. కొన్ని రైళ్లను దారి మళ్లించగా.. కోస్తా ప్రాంతాలు.. విజయవాడ మీదుగా నడవాల్సిన చాలా రైళ్లను రద్దు చేశారు.. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రధాని రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసింది రైల్వే శాఖ..

# రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి



న్యూఢిల్లీ, అక్టోబర్ 29 (నమస్తే ఉదయం)

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్ధాలు ప్రచారం చేసింది. ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు. సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచీ పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగీ.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ ఫైటర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ఆ సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

# అజారుద్దీన్‌కు మంత్రి పదవి

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ

### కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక

### 31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం

### గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం

### సిఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ



హైదరాబాద్, అక్టోబర్ 29 (నమస్తే ఉదయం)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం.ఈ మేరకు రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఇదిలావుంటే తాజాగా అజారుద్దీన్‌ను సిఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకోవడం, వార్తలకు బలం చేకూరింది. తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ

..మిగతా 2లో



# అప్రమత్తంగా ఉండాలి

### రైతులకు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### మొంథా తుఫాను ప్రభావం... అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

### ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై హైడ్రా, జీహెచ్‌ఎంసీ వెంటనే స్పందించాలన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్, అక్టోబర్ 29 (నమస్తే ఉదయం)

మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాయుగుండం ప్రభావంపై ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని, వారికి దిశానిర్దేశం చేశారు. వరి కోతల సమయం కావడంతో పాటు పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మొంథా తుపాను ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని

..మిగతా 2లో

# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్స్ జీసీసీ

### పాలనపై నమ్మకానికి ప్రతీక: భట్టి విక్రమార్క



హైదరాబాద్, అక్టోబర్ 29 (నమస్తే ఉదయం)

నగరంలో అంతర్జాతీయ ఫుడ్ దిగ్గజం మెక్‌డొనాల్డ్స్ జీసీసీ (గ్లోబల్ కేపేబిలిటీ సెంటర్) ఏర్పాటు అనేది తెలంగాణ ప్రతిభపై విశ్వాసం, పాలనపై నమ్మకానికి ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. జీసీసీలకు రాజధానిగా హైదరాబాద్ నిలిచిందన్నారు. 1.56 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీస్‌ను ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. మెక్‌డొనాల్డ్స్ సంస్థ అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన అతి పెద్ద కార్యాలయం ఇదే. మాజీ ప్రధాని నెహ్రూ మొదలుకొని పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి మహా నేతలు దూరదృష్టితో చేపట్టిన సంస్కరణల వల్ల హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా ఎదిగిందని భట్టి తెలిపారు. మినార్లు, సరస్సులతో అలరారే చారిత్రక నగరమైన హైదరాబాద్.. డేటా, డిజైన్ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా ఎదిగిందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో అనువైన వాతావరణం, మౌలిక

..మిగతా 2లో




## 51 మంది మావోల లొంగుబాటు

రాయ్‌పూర్, అక్టోబర్ 29 (నమస్తే ఉదయం)

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు వ్యతిరేక కార్యాచరణలో భద్రతా బలగాలకు భారీ విజయం లభించింది. ఉత్తర బస్తర్ ప్రాంతంలో బుధవారం 21 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 13 మంది మహిళలు, 8 మంది పురుషులు ఉన్నారు. తమ వెంట తెచ్చిన ఏకే-47, ఇన్సాస్, ఎస్‌ఎల్‌ఆర్ వంటి 18 అత్యాధునిక ఆయుధాలను వారు పోలీసులకు అప్పగించారు. జంగిల్‌వార్ కాలేజీలో జరిగిన ఈ లొంగుబాటు కార్యక్రమాన్ని అధికారులు ప్రత్యేకంగా నిర్వహించారు. జనజీవన స్రవంతిలోకి వస్తున్న మావోయిస్టులకు రెడ్ కార్పెట్ పరిచి స్వాగతం పలికారు. పునరావాసం కల్పించి తిరిగి సమాజంలోకి ఆహ్వానించాలనే ప్రభుత్వ కొత్త వ్యూహానికి ఇది అద్దం పడుతోంది. బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ స్వయంగా లొంగిపోయిన వారికి రాజ్యాంగ ప్రతులను బహూకరించి,

..మిగతా 2లో

# తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు

### సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

### బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా



పట్నా, అక్టోబర్ 29 (నమస్తే ఉదయం)

బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించు కోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను

..మిగతా 2లో

# విత్తన పత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా కంపెనీలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్**

గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29(నమస్తే ఉదయం) విత్తన పత్తి పంటకు ధరలు, చెల్లింపు విషయంలో కంపెనీలు ఒప్పందం చేసుకున్న ప్రకారం వ్యవహరించి, రైతులకు ఇబ్బందులు లేకుండా సహకరించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాలో విత్తన పత్తి సాగు చేస్తున్న రైతులకు ఆయా కంపెనీల పెండింగ్ చెల్లింపులు, ఒప్పందం విషయంలో ఉన్న సమస్యలపై కంపెనీలు, సీడ్ ఆర్గనైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ ఏడాది జిల్లాలో సుమారు 46 వేల ఎకరాల్లో 36,430 మంది రైతులు విత్తన పత్తి సాగు చేసినట్లు చెప్పారు. వీరికి దాదాపు రూ.261 కోట్ల బకాయిలు ఉన్నందున సాధ్యమైనంత తొందరగా చెల్లించేలా కంపెనీల ప్రతినిధులు తమ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాలి అన్నారు. విత్తనపత్తి సాగు విషయంలో 2025 - 26 సంవత్సరానికి ఇంకా ఒప్పందం చేసుకోని కంపెనీలు నవంబర్ 10 లోగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.



పత్తి రైతులు, ఆర్గనైజర్ల ను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గత 30 ఏళ్లుగా విత్తన పత్తి పంటకు ప్రఖ్యాతిగాంచిన జోగులాంబ గద్వాల జిల్లాలో కొంతకాలంగా ఒప్పందం, చెల్లింపుల విషయంలో సమస్యలు వస్తుండడం సరికాదన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి కంపెనీలు సహకరించకుంటే వారి లైసెన్స్ రద్దు చేసేందుకు ప్రభుత్వానికి నివేదిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్గనైజర్లు వివిధ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. చెల్లింపులు, ఒప్పందం విషయంలో ఉన్న సమస్యలను ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. కొన్ని కంపెనీలు ఏళ్ల తరబడిగా బకాయిలు చెల్లించడం లేదని, ఫలితంగా చిన్న ఆర్గనైజర్లు ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. నాలుగైదు కంపెనీలు చేసుకున్న ఒప్పందం కంటే తక్కువ ధరలు చెల్లిస్తున్నాయని, సకాలంలో చెల్లింపులు చేయడం లేదని విమర్శించారు.అనంతరం ఆయా కంపెనీల వారీగా గత సీజన్లో ఉన్న బకాయిలు, సాగు చేసిన విస్తీర్ణం వివరాలు, ఒప్పందం చేసుకోవడంలో ఉన్న సమస్యల గురించి క్షుణ్ణంగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి జగ్గు నాయక్, ఏడిఏ సంగీతలక్ష్మి, సీడ్ ఆర్గనైజర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు తిమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి, వివిధ కంపెనీల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్లు, పలువులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న పత్తి రైతులు, ఆర్గనైజర్లు



## మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయ టెంకాయల వేలం ఖరారు

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(నమస్తే ఉదయం)**

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 2025 -2026 కు సంబంధించిన టెంకాయల వేలం, తలనీలాల వేలం పాట ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. టెంకాయల వేలం ఒక ఏడాదికి గాను మల్దకల్ కు చెందిన ఉప్పరి నరసింహులు రూ. 22,59,000 లకు దక్కించుకున్నారు. గత ఏడాది రూ.22,11,111 దక్కించుకోగ ఈ సంవత్సరం రూ. 47, 889 ఆదాయం లభించింది. అలాగే బ్రహ్మోత్సవాల సందర్భంగా తలనీలాలు వేలంలో మహబూనగర్ కు చెందిన రామన్ గౌడ్ రూ. 3,17,499 కు దక్కించుకున్నారు. గత ఏడాది రూ. 3,05,000 పోగా ఈసారి రూ. 12,499 ఆదాయం లభించింది. ఈ కార్యక్రమంలో ఈవో సత్య చంద్రారెడ్డి, బీచుపల్లి ఆంజనేయ స్వామి దేవాలయం ఈవో రామన్ గౌడ్, చంద్రశేఖర రావు, దేవాలయ సిబ్బంది వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అన్ని విద్య సంస్థలకు సెలవు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(నమస్తే ఉదయం): ముంథా తుపాన్ వల్ల జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాల కురుస్తున్న కారణంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ నేడు ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల పాఠశాలకు సెలవు ప్రకటించారు.

## మొంథా తుఫాను ప్రభావంతో రైతులు, ఏఎంసి సిబ్బంది అలెర్ట్‌గా ఉండాలి

**రైతుల కోసం మార్కెట్ యార్డులో సరిపడా టర్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి**

**మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్**


వరి ధాన్యం పై టార్పాలిన్ కప్పిన రైతులు



జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(నమస్తే ఉదయం): జిల్లా లో మొంథా తుఫాను ప్రభావం వల్ల కురుస్తున భారీ వర్షాలతో రైతులు, ఏఎంసి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ బుధవారం ఒక ప్రకటన లో కోరారు.జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు నందు, ఇతర ఐకెపి, పాక్స్ సెంటర్ల లలో రైతులు తమ ధాన్యం తడవకుండా చూసుకోవాలి, అదేవిధంగా సంబంధిత అధికారులు రైతులకు ఎల్లవేళల అందుబాటులో ఉండాలని అధికారులను కోరారు.రైతుల కోసం మార్కెట్ యార్డు లో సరిపడా టర్పాలిన్లు అందుబాటు ఉన్నాయని రైతులు వడ్ల రాసులు, వడ్ల బస్తాలు వర్షానికి తడవకుండా టార్పాలిన్లు కప్పి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటికే ఏఎంసీ లో సిబ్బంది ని కూడా అలెర్ట్ చేశామన్నారు.ఏఎంసీ లో ఉదయం నుంచి సిబ్బంది తో కలిసి ప్రత్యక్షంగా యార్డులో వడ్ల కుప్పలను పరిశీలించడం జరిగిందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని, రాత్రి పగలు రైతులకు అందుబాటులో ఉంటామన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**

ముఖ్యమంత్రి ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడంతో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారిమళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. తుపాను ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లో లెవల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తుపాను ప్రభావంతో వర్షపు నీరు నిలువ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించే అవకాశం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం, పశునష్టం చోటుచేసుకోకుండా శాఖలు జాగ్రత్తలు వహించాలన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని ఆదేశించారు.






## అజారుద్దీన్‌కు మంత్రి పదవి

**మొదటి పేజీ తరువాయి...**

జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్టు సమాచారం. మంత్రివర్గ విస్తరణపై గత రెండ్రోజులుగా ఏఐసీసీలో విస్తృతంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. అయితే బిసి రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతున్న వేళ కేబినేట్‌లో బిసిల కోటాను పెంచాలని డిమాండ్ వచ్చింది. దీనిని కాంగ్రెస్ పట్టించుకున్నట్లు లేదు. మొదటి సారి ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో కాంగ్రెష్ అధిష్ఠానం ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో.. త్వరలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల్లో అజాహరుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగు తున్నట్టు తెలుస్తోంది. దీంతో బిసి సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యలు ఎప్పటి నుంచో మంత్రిపదవికి డిమాండ్ చేస్తున్నారు. అజారుద్దీన్ రాకతో ఇప్పుడు హైదరాబాద్‌కు చోటు దక్కినట్లు కానుంది.

## 51 మంది మావోల లొంగుబాటు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రజాస్వామ్య వ్యవస్థలోకి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఐజీ సుందర్‌రాజ్ మాట్లాడుతూ, "ఈరోజు ఉత్తర బస్తర్ ప్రాంతానికి చెందిన 21 మంది నక్సలైట్లు లొంగిపోయారు. వారిని సమాజంలోని అన్ని వర్గాల తరఫున మేము స్వాగతిస్తున్నాం. ఇంకా మిగిలి ఉన్న మావోయిస్టులు కూడా హింసను వీడి జనజీవన స్రవంతిలో చేరాలని విజ్ఞప్తి చేస్తున్నాం. లొంగిపోయిన వారికి ప్రభుత్వ పాలసీ ప్రకారం రక్షణ కల్పిస్తాం. ఒకవేళ ఆయుధాలు వదిలిపెట్టకపోతే, భద్రతా బలగాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని స్పష్టం చేశారు. ఈ నెలలో ఎన్‌కౌంటర్లకు బదులుగా లొంగుబాట్లను ప్రోత్సహించాలన్న ప్రభుత్వ వ్యూహం సత్ఫలితాలనిస్తోంది. హింసను వీడేవారికి అండగా ఉంటామని, ప్రతిఘటించే వారిపై కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం స్పష్టమైన సందేశం పంపుతోంది. ఈ నెల ప్రారంభంలోనే జగదల్‌పూర్‌లో 208 మంది మావోయిస్టులు 109 ఆయుధాలతో లొంగిపోయిన విషయం తెలిసిందే. మావోయిస్టు అగ్రనాయకత్వం కూడా తీవ్రంగా బలహీనపడిందని ఐజీ సుందర్‌రాజ్ వివరించారు. "ఒకప్పుడు మావోయిస్టు పొలిట్‌బ్యూరో, సెంట్రల్ కమిటీలో 45 మంది సభ్యులు ఉండేవారు. 2025 ప్రారంభానికి ఆ సంఖ్య 18కి పడిపోయింది. ప్రస్తుతం కేవలం 6 నుంచి 7 మంది మాత్రమే మిగిలి దక్షిణ బస్తర్ అడవుల్లో దాక్కున్నారు" అని ఆయన తెలిపారు. లొంగిపోవడానికి ఇంకా సమయం ఉందని, లేదంటే డీఆర్‌జీ వంటి భద్రతా బలగాలు ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు.

## హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్స్ జీసీసీ

**మొదటి పేజీ తరువాయి...**

సదుపాయాల లభ్యత, నైపుణ్యం కలిగిన యువత అందుబాటులో ఉన్నాయని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నగరంలో కేవలం టెక్నాలజీకి సంబంధించిన సంస్థలే కాకుండా.. అన్ని రంగాలకు చెందిన కంపెనీలు తమ కార్యాలయాల ఏర్పాటుకు ముందుకొస్తున్నాయని తెలిపారు. ఆతిథ్య రంగంలో దిగ్గజ సంస్థ 'మారియట్' తన మొదటి జీసీసీని ప్రారంభించేందుకు హైదరాబాద్‌ను ఎంచుకుందన్నారు. 'రైజింగ్ తెలంగాణ' లక్ష్య సాధనకు తమ ప్రభుత్వం 'మెక్‌డొనాల్డ్స్' వంటి అంతర్జాతీయ సంస్థలతో కలిసి పని చేసేందుకు ప్రాధాన్యమిస్తోందని తెలిపారు.


## తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు

**మొదటి పేజీ తరువాయి...**

ముఖ్యమంత్రిని చేయాలను కుంటున్నారని, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు.

## వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు

**వరంగల్, అక్టోబర్ 29 (నమస్తే ఉదయం)**



మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. ప్రధాన రహదారిపై వర్షం నీరు చేరటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దీంతో ఆ రహదారిని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు. వరంగల్‌లోని శివనగర్, మైసయ్య నగర్, ఎన్ఎన్ నగర్, లక్ష్మీగణపతి, విశ్వనాథ్ కాలనీ, కాశీబుగ్గ, వివేకానంద కాలనీ, స్టేషన్‌రోడ్, బట్టల బజార్‌లో రోడ్లపైకి వరదనీరు చేరింది. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు బారీగా నిలిచింది. శివనగర్‌లో రహదారిపై వరద నీటితో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. వరంగల్ బస్టాండ్ చెరువును తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాల దృష్ట్యా హనుకొండ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం 79819 75495 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వరంగల్ జిల్లా కల్లెడలో అత్యధికంగా 34 సెం.మీ వర్షపాతం నమోదైంది. హనుమకొండ, వరంగల్, మహబూబ్ బాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిరిసిల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తాజాగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి.

## భారీ వర్షాల నేపథ్యంలో
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూచన

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(నమస్తే ఉదయం)మొంథ తుఫాన్ ప్రభావంతో పాలకుర్తి నియోజకవర్గం పరిధిలో గల జనగామ, మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బుధవారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి సంబంధిత జిల్లాల కలెక్టర్లతో ఫోన్ ద్వారా మాట్లాడి, అన్ని శాఖల అధికారులు తమ తమ ప్రధాన కార్యస్థానాల్లోనే అందుబాటులో ఉండాలని సూచించారు.ఇటీవల ప్రారంభమైన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలని, రైతులు,సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.పాలకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాల్లో వర్షాలు తీవ్రంగా కురుస్తుండటంతో ప్రజల భద్రతపై తక్షణ



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా తక్కువ ప్రాంతాలు, చెరువులు, వాగులు, డ్రెయిన్లు నిండిపోవడంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.ప్రజల ప్రాణాలు అత్యంత విలువైనవి. కాబట్టి అవసరం అయితే తప్ప ఎవరూ బయటకు రావద్దు. విద్యుత్ తీగలు తెగిపోయిన చోట్ల జాగ్రత్తగా ఉండాలి. పిల్లలను నీటి ప్రదేశాలకు వెళ్లనీయకూడదని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజలను హెచ్చరించారు.అలాగే రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, గ్రామపంచాయితీ ఇర్రిగేషన్ విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, వర్షాల ప్రభావంతో ఎక్కడైనా చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు కూలిపోతే వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత. నేను స్వయంగా పరిస్థితిని సమీక్షిస్తున్నానని, ఎక్కడైనా అత్యవసర సహాయం అవసరమైతే స్థానిక ప్రజాప్రతినిధులు లేదా అధికారులను తక్షణమే సంప్రదించండని ఎమ్మెల్యే తెలిపారు.మొత్తం మీద, వర్షాల సమయంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, అధికారులు పహారా వ్యవస్థను బలోపేతం చేయాలని , ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పష్టంగా సూచించారు..






## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్.

జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29,( నమస్తే ఉదయం) తెలంగాణ మున్సిపల్ కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శి కామ్రేడ్: కే.రవిచంద్రన్, కామ్రేడ్:వనంపల్లి జైపాల్ రెడ్డి ఈరోజు కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి గారికి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ కార్మికుల ఈఎస్ఐ మరియు ఈపీఎఫ్ కార్మికునికుల వేతనాల నుండి కట్ చేసిన డబ్బులను కార్మికుల ఖాతాలో సక్రమంగా జమ చెయ్యలేదు కావున మున్సిపల్ అధికారులు వెంటనే వారి ఖాతాలో జమ అయ్యేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.మున్సిపల్లో పనిచేస్తున్న వివిధ కేటగిరీల కార్మికులను గత కొన్ని సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న స్థానంలోనే యధావిధిగా కొనసాగించాలి. కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న కార్మికులందరికీ వేతనాలు తగ్గించకుండా యధావిధిగా వేతనాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ లో పారిశుధ్య కార్మికులకు, వాటర్ వర్క్స్, డ్రైవర్స్, ఎలక్ట్రిషన్, మరియు అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ సంవత్సరానికి 15 క్యాజువల్ లీవులు , పండుగ సెలవులు అమలు చేయాలని కోరారు.మున్సిపల్ కమిషనర్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే రాబోవు కాలంలో మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్: పి.బాలరాజు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి: ఎల్.దశరథ, మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శి: ఎం.లక్ష్మణ్, ఎం.రాజేందర్, ఎన్.నర్సింగ్ రావు, జి.రాజు, ఆర్.లక్ష్మణ్, ఎల్.సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**1300 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినందుకు గాను కృతజ్ఞతలు**

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(నమస్తే ఉదయం):**

హైదరాబాదులో తన వ్యక్తిగత నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి తో పాటుగా లింగాల గణపురం మాజీ జెడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి. గత సంవత్సర కాలంగా స్టేషన్ ఘనపూర్ నియోజవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు 1300 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు. సీఎం ను వారితో పాటుగా చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కాంగ్రెస్ నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి ఉన్నారు.

## కేటిదొడ్డి ఎస్ఐపై వేటు

### ఏఆర్ కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు

**గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29( నమస్తే ఉదయం )**

కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది చేస్తున్న అవినీతీ, అక్రమాలపై గత కొన్ని రోజుల నుంచి ప్రజల నుంచి వెలువడుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు ను ఏఆర్ కు అటాచ్ చేస్తు బుధవారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ అధికారిగా చేయాల్సిన విధులు చేయకుండా, గతంలో నమోదైన కేసుల్లో దర్యాప్తు మరియు విధుల్లో ఆలసత్వంతో వ్యవహారించినందుకు ఇటీవల బాధితులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ కేటిదొడ్డి ఎస్ఐ, కానిస్టేబుల్ ను ఏఆర్ కు అటాచ్ చేశారు. పోలీసులు అంటే ప్రజలకు నమ్మకం ఉండాలని, ప్రజలతో సత్సంబంధాలు కలిగియుండి శాంతిభద్రలను కాపాడాలని సూచించారు. ప్రజల సమస్యల పట్ల అలసత్వం వహించిన లేదా ప్రజలకు అందుబాటులో లేకపోయినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అధికారులకు హెచ్చరించారు.




మాట్లాడుతున్న ఎంఆర్పిఎస్ జిల్లా ఇంచార్జి బోడ సునీల్

## నవంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి

### బోడ సునీల్ మాదిగ ఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగామ జిల్లా ఇంచార్జీ

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(నమస్తే ఉదయం): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగామ జిల్లా ఇంచార్జీ బోడ సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఈ దాడి జరిగి నేటికీ 20 రోజులు అవుతుందని, ఇంత వరకు నిందితుడిని అరెస్టు చేయలేదని, ముఖ్యంగా దళితులు ఉన్నత స్థానంలో కూర్చోవడం కొంతమంది అగ్రకులాలకు గిట్టడం లేదన్నారు. అందుకే ఈ దాడికి పాల్పడ్డారని, ఇది చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి కాదని, యావత్తు న్యాయ వ్యవస్థ, దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించుకుంటామని అన్నిటికన్నా భారత రాజ్యాంగ మీద దాడి జరుగుతుందని, ఈ ఇలాంటి ఘటన పునరావతం కాకుండా చూడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తక్షణమే ఢిల్లీ ప్రభుత్వం రాకేష్ కిషోర్ అరెస్టు చేయాలన్నారు. నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనకు దేవరుప్పుల మండలంలో అన్ని గ్రామాల నుంచి ప్రజలను చైతన్యం చేసి వాహనాలు ఏర్పాటు చేసుకొని హైదరాబాద్ తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ దేవరుప్పుల మండల అధ్యక్షుడు పడమంటి నర్సింహ్మా మాదిగ, విఎచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వామి నాయక్, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు కొంగరి రాములు మాదిగ, జోగు రవి మాదిగ, ఉప్పుల యాకయ్య మాదిగ, చింత యాకుబ్ మాదిగ, జోగు కొమురయ్య, చింత పరుశురాములు మాదిగ, బోడ వినోద్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



TELANGANA DEVELOPMENT PLANNING SOCIETY
PLANNING DEPARTMENT, GOVERNMENT OF TELANGANA
TGDPS

Telangana Development Planning Society

Today's Rainfall(mm) from 29/10/2025 08:30Hrs to 29/10/2025 20:00Hrs in Jangaon district

| S.No | District | Mandal | Location | Rainfall(mm) |
|---|---|---|---|---|
| 1 | Jangaon | Palakurthy | Gudur | 269.3 |
| 2 | Jangaon | Zaffergadh | Zaffergadh | 248.0 |
| 3 | Jangaon | Chilpur | Malkapur | 245.3 |
| 4 | Jangaon | Narmetta | Narmetta | 210.3 |
| 5 | Jangaon | Ghanpur (Stn) | Thatikonda | 196.3 |
| 6 | Jangaon | Palakurthy | Palakurthi | 186.0 |
| 7 | Jangaon | Tharigoppula | Abudulnagaram | 170.0 |
| 8 | Jangaon | Tharigoppula | Tharigoppula | 166.8 |
| 9 | Jangaon | Devaruppula | Kolkonda | 166.0 |
| 10 | Jangaon | Zaffergadh | Kunoor | 157.0 |
| 11 | Jangaon | Ghanpur (Stn) | Ghanpur (Stn) | 149.5 |
| 12 | Jangaon | Raghunathpally | Raghunathpalle | 147.0 |
| 13 | Jangaon | Devaruppula | Devaruppula | 137.3 |
| 14 | Jangaon | Lingala Ghanpur | Lingalaghanpur | 132.8 |
| 15 | Jangaon | Bachannapet | Bachannapet | 131.8 |
| 16 | Jangaon | Kodakandla | Kodakandla | 125.0 |
| 17 | Jangaon | Jangaon | Jangaon | 121.0 |
| 18 | Jangaon | Bachannapet | Padamati Keshavapur | 114.8 |
| 19 | Jangaon | Jangaon | Wadlakonda | 110.0 |
| 20 | Jangaon | Palakurthy | Vavilala | 24.8 |

Extremely Heavy | Very Heavy | Heavy | Moderate | Light | Very Light

## జనగామ జిల్లాలో భారీ వర్షపాతం నమోదు

### అత్యధికంగా పాలకుర్తి మండలం, గూడూరులో 269.3 మి.మీ వర్షపాతం

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(నమస్తే ఉదయం)తెలంగాణ రాష్ట్రంలో జనగామ జిల్లాలో బుధవారం భారీగా వర్షాలు కురిసినట్లు తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ (టీజీడీపీస్) విడుదల చేసిన వివరాల ద్వారా తెలిసింది.బుధవారం ఉదయం 08:30 గంటల నుండి సాయంత్రం 20:00 గంటల వరకు నమోదైన వర్షపాతం (మి.మీ.) వివరాలను ప్రభుత్వం వెల్లడించిన ప్రకారం.జనగామ జిల్లాలోని పలు మండలాల్లో 100 మి.మీ. కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది, దీనిని 'వెరీ హెవీ', 'ఎక్స్ట్రీమ్లీ హెవీ'గా వర్గీకరించారు.పాలకుర్తి మండలం, గూడూరు గ్రామం లో అత్యధికంగా 269.3 మి.మీ వర్షపాతం నమోదైంది. పాలకుర్తి మండలంలో, పాలకుర్తి ప్రాంతంలో 186.0 మి.మీ, దేవరుప్పుల మండలం, కొల్కొండ గ్రామం లో 166.0 మి.మీ, లింగాల ఘనపూర్ మండలం, లింగాలఘన్‌పూర్ ప్రాంతంలో 132.8 మి.మీ, రఘునాథపల్లి మండలం, రఘునాథపల్లి గ్రామం లో 147.0 మి.మీ, నర్మట మండలంలో 210.3 మి.మీ, దేవరుప్పుల లో 137.4 మి.మీ, జనగామ ప్రాంతంలో 121.0 మి.మీ, ఘన్‌పూర్ (స్టేషన్) మండలం, తాటికొండ గ్రామం లో 96.5 మి.మీ, చిల్పూరు మండలం, మల్కాపూర్ గ్రామం లో 245.3 మి.మీ, జఫర్ఘడ్ మండలం, జఫర్ఘడ్ గ్రామం లో 248.0 మి.మీ వర్షపాతం నమోదైంది.



జనగామ పట్టణం లో డీసీపీ తో కలిసి పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్..



బానాజీపేట వాగుకు రెండు వైపులా అడ్డంగా ట్రాక్టర్లు పెట్టిన అధికారులు

## ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి

### వర్షాల నేపథ్యంలో జాగ్రత్త లు పాటించండి

**ఇబ్బందులు ఎదురైతే ఫోన్ చేయండి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(నమస్తే ఉదయం)జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో... అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు .భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్‌కు 9052308621 సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సమస్యలు తక్షణమే తెలియజేసి అధికారులు వెంటనే చర్యలు తీసుకునే విధంగాసహకరించాలన్నారు.

## పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి
# అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(నమస్తే ఉదయం)పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని,నాణ్యమైన విద్యను అందించడానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి సూచించారు.బుధవారం అలంపూర్‌లోని అంగన్వాడీ కేంద్రం,కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం) ను,అనంతరం గద్వాలలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి విద్యార్థులతో స్నేహపూర్వకంగా ముచ్చటించి, అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించి,ఆహార నాణ్యతపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. పిల్లల విద్యా సామర్థ్యాలను వారిని చదివించటం ద్వారా తెలుసుకున్నారు.దేశ భవిష్యత్ పిల్లలపైనే ఆధారపడి ఉంటుందని, వారి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పిల్లల అభ్యాస పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు మరింత సృజనాత్మకంగా బోధించాలన్నారు. విద్యతో పాటు పిల్లలకు నైతిక విలువలు,



విద్యార్థులతో మాట్లాడుతున్న సీతా దయాకర్ రెడ్డి

సామాజిక అవగాహన, ఆత్మవిశ్వాసం పెంపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు అపర్ణ,ప్రేమలత అగర్వాల్,వందన,చందన,వచన్ కుమార్,అడిషనల్ కలెక్టర్ నర్సింగ్ రావు,జిల్లా సంక్షేమ అధికారి సునంద,ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పవన్,డీసీపీఓ నరసింహ,సీడీపీఓ సుజాత,సీవీసీ చైర్మన్ సహదేవుడు, మెంబర్ శైలజ, తహసీల్దార్ మంజుల దేవి, ఎంఈఓ అశోక్,సూపర్వైజర్ నర్గీస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షంతో అధికారులను అప్రమత్తం చేసిన జలమండలి ఎండీ





## అధికారులతో ఎండీ టెలీ కాన్ఫరెన్స్..

## క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఈడీ

ఖైరతాబాద్, అక్టోబర్ 29(నమస్తే ఉదయం) నగరంలో కురుస్తున్న భారీ వర్షాలవల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఈఆర్టీ బృందాలు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఈ రోజు ఉదయం ఆయన సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో.. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ లు (ఈఆర్టీ), ఎస్పీటి వాహనాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తరచూ సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్హోళ్లు గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నీరు నిలిచే ప్రాంతాలపైన ఈ బృందాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమయంలో కలుషిత నీరు సరఫరా కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తాగునీటిలో తగిన మోతాదులో క్లోరిన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటి సరఫరాపై అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని.. ఈ ప్రాంతాల్లో కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని.. అధికారులు 24 గంటలు క్షేత్ర స్థాయిలో సిబ్బందితో పర్యవేక్షించుకోవాలని సూచించారు. జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీస్ శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్ మూతలను తెరవకూడదని ఆయన సూచించారు. ఇతర వివరాలకు జలమండలి కస్టమేర్ కేర్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు.

**క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఈడీ:**

భారీ వర్షాల నేపథ్యంలో జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ సైతం నగరంలోని ఓ అండ్ ఏం డివిజన్.6 పరిధిలోని ఎస్.ఆర్.నగర్, వెంకటగిరి, యూసుఫ్‌గూడ ప్రాంతాలలో సీజీఎం జీఎంలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అయన స్థానికంగా లో -ప్రెషన్ ఫిర్యాదులపై చర్చించి, త్వరగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే మాన్ హెూళ్ళ పూడికతీతలో ఉపయోగిస్తున్న ఎయిర్‌టెక్ మెషిన్ కార్యకలాపాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఏఎంఎస్ భాగంగా చేపట్టే పనుల ప్రగతిని సమీక్షించి, కలుషత నీటి, సీవరేజ్ ఓవర్‌ఫ్లోలు తదితర పెండింగ్ ఏంసిసీ ఫిర్యాదుల పురోగతిని ఆరాతీశారు.

# గురుకుల పాఠశాలకు పూర్వ వైభవం తేవాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ మున్సిపల్ ) అక్టోబర్ 29 ( నమస్తే ఉదయం ) :- సేవ్ గురుకుల్ లో భాగంగా గురుకుల్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గురుకుల్ కి పూర్వ వైభవం తేవడానికి ముందుగా పరిసర ప్రాంతాలు మొత్తం శుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించామన్నారు. గురుకుల్ పరిరక్షణ సమితి చేస్తున్న కార్యక్రమాలను చూసిన ప్రజలు చాలా సంతోష వ్యక్తం చేశారన్నారు. ఇంకా ఇటువంటి కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లి గురుకుల్ కి పురవైభవం తేవడానికి కృషి చేయాలని వారు అన్నారు. ఈరోజు ఉదయం ఆరు గంటల నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో గురుకుల్ పాఠశాల ప్రాంగణమంతా ఒక పండగ వాతావరణం లా కనిపించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గురుకుల్ పరిరక్షణ సమితి సభ్యులు, వాకర్ అసోసియేషన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, జేఏసీ నాయకులు, విద్యార్థులు, గురుకుల్



ఘట్కేసర్ లోని గురుకుల్ కళాశాలలో స్వచ్ఛభారత్..



స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న మున్సిపల్ సిబ్బంది తదితరులు

కళాశాల, పాఠశాల అధ్యాపకులు. గురుకుల్ సేవ్ అని నినాదాలు చేస్తూ స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమం లో పాల స్వచ్ఛందంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా గురుకుల్ పరిరక్షణ సమితి వారు ఈ కార్యక్రమానికి సహకరించిన ఘట్కేసర్ మున్సిపాలిటీ కమిషనర్ కు మరియు సిబ్బందికి, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కుధన్యవాదాలు తెలియజేశారు. స్వచ్ గురుకుల్ ప్రతి నెల 4 ఆదివారం రోజు చేపడతామని వారు వెల్లడించారు.

# తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి



## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(నమస్తే ఉదయం)వాతావరన శాఖ జిల్లా కి ఆరెంజ్ అలర్ట్ చేసిన నేపథ్యంలో క్షేత్ర స్థాయి లో అధికారులు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల, రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డి ఆర్డీ ఓ సంబందిత శాఖల అధికారులను బుధవారం ఉదయం టెలి కాన్ఫెరెన్స్ ద్వారా ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు రోజుల పాటు అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు.

# ప్రజలు ఆశించిన మార్పు కాంగ్రెస్ పాలనలో రాలేదు

## తెలంగాణ ప్రజలకు మాత్రం నిరాశే మిగిలింది

శేరిలింగంపల్లి: అక్టోబర్ 29, (నమస్తే ఉదయం) కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు ఆశించిన మార్పు రాలేదని, తెలంగాణ ప్రజలు నిరాశే మిగిలిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జీ. కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా షేక్‌పేట్ డివిజన్ లో బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ప్రముఖులు డివిజన్ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ బూత్ ఇన్చార్జిలతో నిర్వహించిన సమావేశానికి కేంద్ర మంత్రి తోపాటు జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, షేక్ పేట్ డివిజన్ ఇన్చార్జులు బంగారు ప్రకాశ్, రఘునాథ్ రావు, మాజీ డిప్యూటీ మేయర్



కార్యకర్తల సమావేశం మాట్లాడుతున్న కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి ఇతర నాయకులు.

రాష్ట్ర నాయకులు సుభాష్ చంద్ర షేక్ పేట్ డివిజన్ అధ్యక్షులు రాకేష్ హాజరై ఎన్నికల ప్రచార తీరును పరిశీలించారు. గెలుపే లక్ష్యంగా ప్రచార చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి నాయకుడు కార్యకర్త వారికి కేటాయించిన ప్రాంతాల్లోని ఓటర్లను క్షేత్రస్థాయిలో కలుసుకొని ప్రజలతో మమేకమై బీజేపీ అభ్యర్థి గెలుపు కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటు అడగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు మోసపూరితమైనవని వాటి వాస్తవ స్థితిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తదని అన్నారు. నవంబర్ 11న జరగబోయే ఉపఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేలా సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో పెద్ద తేడా లేదని, ప్రజల మేలు కోసం నిజమైన సంకల్పం ఉన్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజలు బీజేపీ పాలననే కోరుకుంటున్నారని అన్నారు. ప్రజలతో మమేకమవుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధిపై చూపిన నిర్లక్ష్యాన్ని వివరించానని తెలిపారు ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్, సీనియర్ నాయకులు వసంతకుమార్ యాదవ్, స్వామి గౌడ్, వరలక్ష్మి ధీరజ్, దినేష్ యాదవ్, రాఘవేంద్ర, మోహన్ రెడ్డి, దుర్గారామ్, స్థానిక బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే పై ఆగిపోయిన వాహనాలను క్లియర్ చేస్తున్న మంత్రి వాకాటి శ్రీహరి

# పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్‌వేపై కారు ప్రమాదం

## ట్రాఫిక్ క్లియర్ చేసిన మంత్రి

బుద్వేల్, అక్టోబరు 29 (నమస్తే ఉదయం) పీ వీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే పై కారు ప్రమాదానికి గురైంది. మెహదీపట్నం నుండి శంషాబాద్ వైపు వెళుతున్న కారు డివైడర్ ను ఢీకొట్టింది.ఆ రూట్ లోనే వస్తున్న తెలంగాణ క్రీడల శాఖ వాకిటి శ్రీహరి ప్రమాదాన్ని గుర్తించి తన కాన్వయ్ ను నిలిపి క్షతగాత్రులను పరామర్శించారు.ప్రమాదానికి గురైన కారు రోడ్డుకు అడ్డంగా పడి ఉండటంతో ఫ్లైఓర్‌పై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మంత్రి తన సిబ్బందితో కలిసి స్వయంగా కారును ఒక పక్కకు జరిపి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. మంత్రి ట్రాఫిక్ పోలీస్ గా మారి ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న దృశ్యాలు నెట్టింట వైరల్ కావడంతో పలువురు కామెంట్ల రూపంలో ప్రశంసలు కురిపించారు.

# రాబోయే రెండు రోజులు వర్షాలు ప్రజలు అప్రమత్తం ఉండాలి: ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి : అక్టోబర్ 29, (నమస్తే ఉదయం)మొంథా తుఫాను ప్రభావం మరోరెండు రోజులు ఉంటుందని అత్యవసరం ఉంటేనే బయటకి రావాలని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రజలకు సూచించారు. మొంథా తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్రంగా ఉండాలని వర్షాల వల్ల ఎటువంటి సమస్యలు ఎదురైన తన దృష్టికి తీసుకురావలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ సూచనల మెరకు అప్రమత్రంగా ఉండలని మొంథా తుఫాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్నా వర్షాల వలన ప్రజలు తమ ఇండ్ల నుంచి ఎవరు బయటకి రావొద్దు అన్నారు. అత్యవసరం తప్పితే ఎవరు బయటకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉండాలని ఎటువంటి ఇబ్బందులు కలిగిన విద్యుత్ రోడ్డు డ్రైనేజీ మంచి నీటి ఎటువంటి సమస్యలు తలేత్తిన వెంటనే సంబంధిత అధికారులకు గాని తన కార్యాలయంకు గాని సంప్రదించవల్సిందిగా మనవి చేశారు. కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండలని కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జీహెచ్ఎంసీ హైడ్రా సిబ్బంది మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉండలని తెలిపారు. అధికారులందరు క్షేత్ర స్థాయిలో ఉండి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని ప్రజలు అభద్రతకు లోను కాకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



ఘట్కేసర్ మండల తహసిల్దార్ ను శాలువాతో సత్కరించిన ఎస్సీ ఎస్టీ సభ్యులు

# తాల్క రాములు కుల వివక్షతకు తావివ్వకుండా చర్యలు చేపడతా

మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ మున్సిపల్ ) అక్టోబర్ 29 ( నమస్తే ఉదయం ) ఘట్కేసర్ మండలనూతన తహసిల్దార్ బి చంద్రశేఖర్ ను ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబెర్ తాల్క రాములు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ దళితులపై అవాంఛనీయ సంఘటనలు అట్రాసిటీ కేసులు కుల వివక్షత. ఇలాంటివి ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జహిర్ యుద్దీన్, ఏ. భాగ్య లక్ష్మి, బొడ్డు నర్సింగ్ రావు లు కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఉరి వేసుకుని మృతి



కొత్తకోట,అక్టోబర్ 29 (నమస్తే ఉదయం) కుటుంబ కలహాలతో వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.జనంపల్లి అశోక్ (35 ) పెయింటింగ్ పనిచేస్తూ, భార్య శాంతమ్మ కూలి పని జీవనం కొనసాగించే వారని కొద్ది రోజుల నుండి భార్య శాంతమ్మతో కొట్లాటలు జరుగుతూ ఉండేవని చెప్పారు. బుధవారం భార్య భర్తలు మళ్లీ కొట్లాడుకున్నారని కొట్లాట అనంతరం భార్య శాంతమ్మ కూలిపనికి వెళ్లిందని, అశోక్ మనస్థాపంతో ఇంట్లోకి వెళ్లి ఉరి వేసుకున్నాడని చెప్పారు.మృతునికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక కొడుకు ఉన్నారని తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733